నేటి ఫోకస్ న్యూస్
అను నిత్యం...ప్రజా పక్షం...
తెలుగు డిజిటల్ దినపత్రిక
తెలంగాణ జిల్లాలు
బుధవారం 20, డిసెంబర్ 2023 పేజీలు: 04



# రిటైర్డ్ ఉద్యోగుల సమస్యలు పరిష్కరిస్తా

## పాలకుర్తి ఎమ్మెల్యే యశస్విని రెడ్డి



**తొర్రూర్, (నేటి ఫోకస్ న్యూస్)-డిసెంబర్ 19:**

**విశ్రాంత ఉద్యోగుల** సమస్యలను పరిష్కారం చేస్తానని పాలకుర్తి ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి అన్నారు.తొర్రూర్ పట్టణ కేంద్రంలోని లయన్స్ క్లబ్ భవనంలో మంగళవారం రాష్ట్ర ప్రభుత్వ రిటైర్డ్ ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన పెన్షనర్స్ డే కార్యక్రమాన్ని ఘనంగా జరుపుకు న్నారు. సంఘం యూనిట్ అధ్యక్షుడు ఇట్టే సోమారెడ్డి అధ్యక్షతన జరిగిన మిగతా 2లో..



## ప్రజాప్రతినిధులు, అధికారులు సమన్వయంతో

# పనిచేయాలి

- ఎమ్మెల్యే యశస్విని రెడ్డి

**రాయపర్తి (నేటి ఫోకస్ న్యూస్)డిసెంబర్ 19:**

గ్రామాల్లో ఉన్న ప్రజా సమస్యల పరిష్కారం కోసం గ్రామాల అభివృద్ధి కోసం ప్రజా ప్రతినిధులు అధికారులు సమన్వయంతో పనిచేసి మండల అభివృద్ధి కోసం కృషి చేయాలని పాలకుర్తి నియోజకవర్గం ఎమ్మెల్యే యశస్విని రెడ్డి కోరారు. మంగళవారం మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం ప్రజావేదిక కార్యక్రమాన్ని మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయం ఆవరణలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పాలకుర్తి మిగతా 2లో..



## పేదోడి ప్రాణం ఖరీదు

# 20 లక్షలు?

- ఇంటికి పెద్దదిక్కు దూరమైతే ఆ బాధ వేరు
- ఆర్తనాధాలతో కుటుంబ సభ్యులు విలవిల
- బ్రెయిన్ ట్యూమర్‌తో బాధపడుతూ ఆర్థిక సాయం కోరుతున్న కుటుంబ సభ్యులు

**ఉమ్మడి మహబూబ్నగర్ జిల్లా ప్రతినిధి నేటి పోకస్ న్యూస్ చారగొండ వెంకటేష్ డిసెంబర్ 19:**

**రెక్కాడితే గాని డొక్కాడని** పాపం ఆ పేదోడి ప్రాణం ఖరీదు 20 లక్షలు... అంటూ ప్రైవేటు ఆసుపత్రి యజమానులు చెప్పడంతో ఆ కుటుంబ సభ్యులు ఆర్ధన్ నాదాలతో ఆర్తనాదాలతో విలవిలలాడుతూ ఆర్థిక సాయం కోసం ఎదురుచూస్తున్న దుస్థితి. గద్వాల నియోజకవర్గ మల్దకల్ మండలం పెద్దపల్లి గ్రామానికి చెందిన ముదిరాజ్ తెలుగు కులానికి చెందిన పెద్ద రాముడు 45 అనే వ్యక్తి అకస్మాత్తుగా ఒక్కసారి బ్రెయిన్ ట్యూమర్‌తో గొప్పకూలి పోవడం మిగతా 2లో..



# రిటైర్డ్ ఉద్యోగుల సమస్యలు పరిష్కరిస్తా..





(మొదటి పేజీ తరువాయి..)

ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే యశస్విని రెడ్డి,పాలకుర్తి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంఛార్జి ఝాన్సీ రెడ్డిలు ముఖ్య అతిథిగా పాల్గొని జ్యోతి ప్రజ్వలన చేపట్టారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వ ఉద్యోగం విరమణ అనంతరం ప్రతి ఒక్కరు సామాజిక సేవా కార్యక్రమాలు చేపట్టాలన్నారు. విశ్రాంత ఉద్యోగులు ప్రశాంత జీవితం గడపాలన్నారు. సమాజంలో మీ సేవలు అమూల్యమైందన్నారు. భావితరాలకు రిటైర్డ్ ఉద్యోగులు దిశ నిర్దేశం చేయాలన్నారు. విశ్రాంత ఉద్యోగుల సమస్యలను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లి పూర్తిస్థాయిలో పరిష్కారం చేసే విధంగా కృషి చేస్తానన్నారు. రిటైర్డ్ ఉద్యోగుల సంఘం కోరిక మేరకు తొర్రూర్‌లో విశ్రాంత ఉద్యోగులకు భవనం,ఏటీవో కార్యాలయం,వెల్నెస్ సెంటర్ ఏర్పాటు లాంటి సమస్యలను పరిష్కారం చేస్తామన్నారు. అనంతరం విశ్రాంత ఉద్యోగులు యశస్విని రెడ్డి, ఝాన్సీ రెడ్డిలకు సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో సంఘం జిల్లా అధ్యక్షుడు మైస మారయ్య,జిల్లా ప్రధాన కార్యదర్శి సోమయ్య, ఉపాధ్యక్షుడు ప్రసాద్ రావు,రాష్ట్ర కౌన్సిలర్



విశ్వనాథ్ చారి,మండల అధ్యక్షుడు కోటయ్య,కార్యదర్శి ఎండి యాకుబ్ అలీ, కృపాకర్ రాజు, కమలాకర్ స్వామి,జనార్దన్ రాజు,కృష్ణారెడ్డి, సోమయ్య,ఎస్బిఐ మేనేజర్ నాగభూషణ చారి,నవీన్ కుమార్ పాల్గొన్నారు.

# పేదోడి ప్రాణం ఖరీదు 20 లక్షలు?

(మొదటి పేజీ తరువాయి..)

పట్ల కుటుంబ సభ్యులు కన్నీటి పర్యంతం అయ్యారు. ఆ కుటుంబానికి పెద్ద దిక్కు అయినా పెద్ద రాములు కు అకస్మాత్తుగా బ్రెయిన్ ట్యూమర్ రావడం తో హుటాహుటిన హైదరాబాదులోని సిటీ న్యూరో సెంటర్ ఓ ప్రైవేటు ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నడని కుటుంబ సభ్యులు వాపోయారు. ఇప్పటికే బ్రెయిన్ ట్యూబర్ తో బాధపడుతున్న రాములకు ఐదు లక్షల రూపాయలు ఖర్చయిందని, మరో రూ. 15 లక్షలు ఖర్చు అయితాయని వైద్యులు తెలపడంతో ఆ కుటుంబం ఏం చేయాలో దిక్కుతోచని పరిస్థితుల్లో అయోమయంలో ఉండిపోయారు. పెద్దదిక్కు ను కోల్పోతామో నాన్న బాధ, ఎలాగైనా బ్రతికించుకోవాలని మనసులో చిన్న ఆశ తో సోషల్ మీడియా, వాట్సాప్ లలో ఎవరైనా దాతలు స్పందించి తమకు తోచిన విధంగా ప్రతి ఒక్కరూ ఆదుకోవాలని ఆ కుటుంబ సభ్యులు



విన్నవించుకుంటున్నారు. ఎవరైనా దాతలు ముందుకు వచ్చి టి. పరుశురాం 092001003975 అనే అకౌంట్ నెంబర్ తో పాటు ఐఎఫ్ఎస్సి కోడ్ నెంబర్ %×జ×జ%0000920 గల నెంబర్ బ్రాంచ్ గద్వాల అని విన్నవించుకుంటున్నారు. అదేవిధంగా నా యొక్క ఫోన్ పే నెంబర్ 960325 8860 కు దాతలు పెద్ద మనసుతో సహకరించి బ్రెయిన్ ట్యూమర్ తో బాధపడుతున్న రాములు ను ఆదుకోవాలని ఆ కుటుంబ సభ్యులు వేడుకుంటున్నారు.

## ప్రజాప్రతినిధులు, అధికారులు సమన్వయంతో

# పనిచేయాలి



(మొదటి పేజీ తరువాయి..)

ఎమ్మెల్యే యశస్విని రెడ్డి హాజరై మాట్లాడుతూ.. ప్రజాభివృద్ధి లక్ష్యంగా తెలంగాణ ప్రజా ప్రభుత్వం పనిచేస్తుందని అందుకు అనుగుణంగా అధికారులు ప్రజాప్రతినిధులు సమన్వయంతో కృషి చేసి మండల అభివృద్ధికి దోహదపడాలన్నారు. పార్టీలకు అతీతంగా లబ్ధిదారులందరికీ సంక్షేమ పథకాలు అందేలా కృషి చేయాలన్నారు. మండలంలోని పేరుకు పోయిన సమస్యలపై అధికారులు ప్రజాప్రతినిధులు తన దృష్టికి తీసుకురావాలని ఆదేశించారు. మండల అభివృద్ధి కోసం తన వంతు సహాయ సహకారాలు ఎల్లప్పుడూ ఉంటాయని తాను ప్రజలకు సేవ చేయడానికి వచ్చాను అని తన సేవలను ప్రతి ఒక్కరు వినియోగించుకోవాలని ఆమె కోరారు. ఉపాధి హామీ పథకంలో కూలీలకు ఇబ్బంది ఎదురు కాకుండా చూసుకోవాలని వారికి నిర్ణయించిన గడువు లోపు డబ్బులు అందజేయాలని పీడీ ని ఆదేశించారు. ఎవరైనా అవకతవకలకు పాల్పడినట్లయితే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని ఆమె హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ జినుగు అనిమిరెడ్డి జడ్పీటీసీ రంగు కుమార్ పీడీ సంపత్ రావు ఎంపీడీవో కిషన్ తహసీల్దార్ శ్రీనివాస్ వివిధ శాఖల అధికారులు, ప్రజా ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.



## జీవిత బీమా పాలసీ పత్రాలను అందజేసిన

# అటవీ శాఖ అధికారులు



ఉమ్మడి అమ్రాబాద్ మండలం ప్రతినిధి నేటి ఫోకస్ న్యూస్) డిసెంబర్ 19

అడవి తల్లి ఒడిలో బేస్ క్యాంప్ వచర్లు గా అంకిత భావంతో సేవలను అందిస్తునందుకు మంగళవారం అమ్రాబాద్ టైగర్ రిజర్వ్ అటవీ ప్రాంతంలో పని చేస్తున్న బేస్ క్యాంప్ వచర్లకి ఫీల్డ్ డైరెక్టర్ అమ్రాబాద్ టైగర్ రిజర్వు సర్కిల్ క్షితిజ చేతుల మీదుగా, రోహిత్ గోపిడి డి ఎఫ్ ఓ నాగర్ కర్నూల్, విశాల్ ఎఫ్ డి ఓ అమ్రాబాద్ , యొక్క సమక్షంలో మంగళవారం టైగర్ ప్రొటెక్షన్ బేస్ క్యాంప్ వచర్లకు తెలంగాణ రాష్ట్రంలో మొట్ట మొదటి గా 10,00,000/-జీవిత భీమా పాలసీ సర్టిఫికెట్ అంద చేయడం జరిగిందని ఆటవిశాఖ అధికారులు మంగళవారం విలేకరుల సమావేశంలో తెలిపారు.వివిధ రేంజ్ లలో పని చేస్తున్న బేస్ క్యాంప్ వచర్లకి ఆయా రేంజ్ అధికారుల ఆధ్వర్యంలో పాలసీ సర్టిఫికెట్లు ఇవ్వడం జరిగినది. రేంజ్ అధికారులు, ఆదిత్య మద్దిమడుగు ,అమ్రాబాద్ రేంజ్ , గురుప్రసాద్ దోమల పెంట రేంజ్ , రవి కుమార్ మన్నానూర్ రేంజ్ , లలో బేస్ క్యాంప్ వచర్లకు పది లక్షల జీవిత భీమా పాలసీ సర్టిఫికెట్ అందచేయడం జరిగింది.







## మొక్కు తీర్చుకుంటున్న కాంగ్రెస్ కార్యకర్తలు

అచ్చంపేట, నేటి ఫోకస్ న్యూస్ ప్రతినిధి ఆర్ భరత్

అచ్చంపేట నియోజకవర్గం శాసనసభ్యులు డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ గెలిస్తే శ్రీశైలం మల్లికార్జున స్వామి పాదయాత్ర చేస్తానని యూత్ కాంగ్రెస్ నాయకులు నరసింహ,వినోద్,వాసు ఎన్నికల సమయంలో మొక్కుకున్నారు ముక్కు తెలుసుకోవడానికి ఎమ్మెల్యే చిక్కుడు వంశీకృష్ణ స్వగృహం నుండి ఎమ్మెల్యే దంపతులుడాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ, డాక్టర్ చిక్కుడు అనురాధ కాంగ్రెస్ పార్టీ జెండా ఊపి పాదయాత్రను ప్రారంభించారు ఈ పాదయాత్రలో యూత్ కాంగ్రెస్ నాయకులతో పాటు మిత్రబృందాలు పాల్గొంటున్నారు ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ గౌరీ శంకర్, గోపాల్ రెడ్డి వెంకట్ రెడ్డి ఖాదర్ పవన్ శివా రంగయ్య సర్పంచ్ శ్రీనివాసులు జబ్బు వెంకటేష్ చందర్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.



# ఓటరు జాబితా రూపకల్పనకు సహకరించాలి..



**మహబూబాబాద్ (నేటి ఫోకస్ న్యూస్)డిసెంబర్ 19:**

ప్రత్యేక ఓటర్ జాబితా రూపకల్పనకు సహకరించాలని జిల్లా కలెక్టర్ శశాంక అఖిలపక్ష పార్టీల ప్రతినిధులను కోరారు. మంగళవారం ఐడిఓసి లోని కలెక్టర్ కార్యాలయ సమావేశ మందిరంలో 2024 జనవరి 1 వ తేది నాటికి 18 సంవత్సరములు పూర్తి చేసుకున్న యువతకు ఓటు హక్కు కల్పించనున్న నేపథ్యంలో సెకండరీ సమ్మర్ రివిజన్ ప్రత్యేక ఓటర్ల నమోదు జాబితా రూపకల్పనకు చేపడుతున్న ప్రణాళిక పై కలెక్టర్ అఖిలపక్ష పార్టీ ప్రతినిధులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. డిసెంబర్ 20 తేదీ నుండి ఈ ప్రక్రియను ప్రారంభించినట్లు తెలియజేస్తూ 2024 జనవరి 6వ తేదీ నుండి 22 తేదీ వరకు అభ్యంతరాలు అందజేయవచ్చునన్నారు. జనవరి ఆరవ తేదీన ముసాయిదా ఓటర్ల జాబితాను ప్రకటించనున్నమని 2024 ఫిబ్రవరి 8వ తేదీన తుది ఓటర్ల నమోదు జాబితాను ప్రకటిస్తామన్నారు. బిఎల్ఓలకు బిఎల్ఓ సూపర్వైజర్లకు ఓటర్ల జాబితా నమోదుపై శిక్షణా కార్యక్రమం నిర్వహిస్తున్నామన్నారు. మృతుల ఓటర్ల వివరాలు రిజిస్టర్లో రిజిస్టర్లో నమోదు చేస్తామని వాటి తొలగింపు పై స్థానికంగా విచారణ చేపడతామని పార్టీ ప్రతినిధులు సహకరించాలన్నారు. అదేవిధంగా డబుల్ ఓటర్ల తొలగిం పుకు చర్యలు తీసుకుంటామన్నారు. దివ్యాంగుల ఓటర్ల మార్కింగ్ పెరగాల్సిన అవసరం ఉందని కలెక్టర్ అభిప్రాయపడ్డారు శ్రీరామగిరి పరిధిలోని బంజర తండా తోపాటు పలు తండాలో సుమారు నాలుగు నుండి ఐదు కిలోమీటర్ల దూర ప్రాంతంగా ఉన్నాయని పోలింగ్ స్టేషన్ల ఏర్పాటుకు పార్టీ ప్రతినిధులు కలెక్టర్ దృష్టికి తేగా పోలింగ్ స్టేషన్ల మార్పులు చేర్పులపై ప్రజల ఇబ్బందులను సమస్యలను దృష్టిలో పెట్టుకొని నూతన పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేసేందుకు కృషి చేస్తామన్నారు. అసెంబ్లీ ఎన్నికలలో పోలింగ్ శాతంపై పట్టణ ప్రాంతాలలో 60 శాతం నమోదు కాకపోవటం తమ దృష్టికి వచ్చిందని గ్రామీణ ప్రాంతంలో ఓటింగ్ శాతం 90 శాతానికి చేరుకున్నదన్నారు. పట్టణ ప్రాంతం ఓటర్లను చైతన్యవంతులు చేయాల్సిన ఆవశ్యకత ఉందన్నారు. ఈ సమావేశంలో అఖిలపక్ష పార్టీ ప్రతినిధులు సురేష్ నాయుడు, వెంకన్న, కన్నా, రాము ,శివరాజు, విజయసారథి తదితరులు పాల్గొన్నారు.



## జనసేనని బలోపేతం చేద్దాం



**– పాలకుర్తి నియోజకవర్గ ఇంచార్జ్ వెల్తూరి నగేష్**

**తొర్రూర్ (నేటి ఫోకస్ న్యూస్)డిసెంబర్ 19:**

మంగళవారం జనసీన పార్టీ పాలకుర్తి నియోజకవర్గ ఇన్చార్జి వెల్తూరి నగేష్ ఆధ్వర్యంలో పట్టణంలోని ముఖ్య నాయకులతో స్థానిక విశ్రాంతి భవనంలో సమావేశం ఏర్పాటు చేశారు.అనంతరం వారు మాట్లాడుతూ.. మన రాష్ట్రంలో రాబోయే రోజుల్లో సర్పంచి ,ఎంపీటీసీ మరియు ఎంపీ ఎన్నికలలో మన పాలకుర్తి నియోజకవర్గంలోని ఆరు మండలాల పరిధిలో ఉన్న గ్రామాలలో పవన్ స్టార్ పవన్ కళ్యాణ్ జనసేన పార్టీని బలోపేతం చేయడం కోసం పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తలు, వీర మహిళలు కలిసికట్టుగా అందరూ కలిసి ముందుకు రావాలని నియోజకవర్గ ప్రజలకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు పాల్గొన్నారు.



## ఉపాధ్యాయ కుటుంబాలకు అండగా ఉంటాం

**బాధిత కుటుంబానికి 157500/-రూపాయల ఆర్థిక సాయం: పిఆర్టీయుటీఎస్**

**అచ్చంపేట, (నేటి ఫోకస్ న్యూస్), ఆర్.భరత్ డిసెంబర్ 19**

అచ్చంపేట నియోజకవర్గం లో ఇటీవల మరణించిన ఉపాధ్యాయుడు ఉప్పునుంతల సతీష్ స్వస్థలం అచ్చంపేట లో వారి కుటుంబాన్ని కలిసి పరామర్శించి ఒక లక్ష యాభైయేడువేల ఐదువందల (157500/-)రూపాయల ఆర్థిక సాయం అందించిన పిఆర్టీయుటీఎస్ రాష్ట్ర అధ్యక్షులు శ్రీ పింగిళి శ్రీపాల్ రెడ్డి వంగూరు మండలం %ూా%డిండిచింతపల్లి పాఠశాలలో %ూ+ు% గా పనిచేస్తున్న పిఆర్టీయుటీఎస్ సంఘ క్రియాశీల సభ్యుడు శ్రీ %ఖ%.సతీష్ గత నెలలో ఆకస్మిక మరణం చెందడం జరిగింది .పిఆర్టీయుటీఎస్ సంఘ క్రియాశీల సభ్యులు ఏదైనా కారణంచేత అకాల మరణం చెందితే వారి కుటుంబాలను ఆదుకోవాలనే సత్సంకల్పముచే రాష్ట్ర సంఘ పెద్దలుమన సంఘం తరుపున ఒకలక్ష(100000)రూపాయలను ఆ బాధిత కుటుంబాలకు ఇచ్చి వారికి అండగా నిలబడాలని నిర్ణయించడం జరిగింది .మన %ూ=ుఖూ% సంఘం ఉపాధ్యాయ సమస్యల మీద పోరాటం చేయడమే కాదు మన సంఘ సభ్యులను కంటికి రెప్పలా కాపాడుకుంటుదనే సత్యం మనందరికీ తెలిసిందే.దాన్ని మరోసారి నిజం చేస్తూ %ఖ% .సతీష్ కుటుంబానికి అక్షరాల ఒక లక్ష రూపాయలను ఇవ్వడానికి నిర్ణయించింది దానితోపాటు చాల దయనీయ స్థితి లో ఉన్న సతీష్ వృద్ధ తల్లిదండ్రులకు మరికొంత ఆర్థిక సహాయం చేయాలని %ూ=ుఖూ% వంగూరు మండల శాఖ ఇచ్చిన ఒక్క పిలుపుతో జిల్లా లోని సహృదయం గల మన సంఘ సభ్యులు వారికి తోచిన రీతిలో ఆర్థిక సహాయం చేయడం జరిగింది .అలా కూడిన మొత్తం పైసలు 57500/-రూపాయలను కూడా రాష్ట్ర సంఘం అందించే లక్ష రూపాయల చెక్ తోపాటు గౌరవ %ూ=ుఖూ% రాష్ట్ర అధ్యక్షులు శ్రీ పింగిళి శ్రీపాల్ రెడ్డి గారి చేతుల మీదుగా అచ్చంపేట పట్టణం లో సతీష్ ఇంటివద్ద వారి తల్లి దండ్రులకు ఇవ్వడం జరిగింది .ఇట్టి కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు శ్రీ సూర్య శ్రీనివాస్ గౌడ్, ప్రధాన కార్యదర్శి శ్రీ తుమ్మల సురేందర్ రెడ్డి ,గౌరవ అధ్యక్షులు బల్మోర్ రామచందర్ రావుగ,పత్రిక సంపాదక వర్గ సభ్యులు శ్రీ దొడ్ల సత్యనారాయణ రెడ్డి, రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు బీచ్యా నాయక్, రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు లాల్ సింగ్ వంగూరు మండల అధ్యక్షులు అనంత ప్రవీణ్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి క్యామ మల్లయ్య ,ప్రభాకర్ రెడ్డి రాష్ట్ర, జిల్లా, వివిధ మండలాల బాద్యులు పిఆర్టీయుటీఎస్ కార్యకర్తలు పాల్గొన్నారు



## తాళ వేసిన ఇంట్లో చోరీ



**తొర్రూర్ (నేటి ఫోకస్ న్యూస్) డిసెంబర్ 19:**

పట్టణ కేంద్రంలోని చింతలపల్లి రోడ్డు లో నివాసం ఉంటున్న మా శెట్టి వెంకటలక్ష్మి రాజేశ్వరి ఇంట్లో ఏడు లక్షల రూపాయల నగదు గుర్తుతెలియని వ్యక్తులు దోచుకెళ్లిన సంఘటన పట్టణంలో చోటు చేసుకుంది. పూర్తి వివరాల్లోకి వెళ్ళగా స్థానిక సీఐ సత్యనారాయణ తెలిపిన కథనం మేరకు మా శెట్టి వెంకటలక్ష్మి రాజేశ్వరి శుభకార్యం నిమిత్తం సోమవారం ఖమ్మం వెళ్లి అదే నైటు స్వస్థలానికి వచ్చి ఇంట్లో చూడగానే ఎక్కడి వస్తువులు అక్కడ చిందర వందరగా పడి ఉండడంతో వారు పోలీసులకు ఫిర్యాదు చేయడంతో పోలీస్ డాగ్ క్లూస్ టీం తనిఖీలు చేపట్టగా ఏడు లక్షల రూపాయల నగదు చోరీకి గురైందని తెలిసింది. బాధితురాలి ఫిర్యాదు మేరకు దర్యాప్తు చేస్తున్న స్థానిక సీఐ ఆదేశాల మేరకు స్థానిక ఎస్సై రాంజీ నాయక్ కేసు నమోదు చేసినట్లు తెలిపారు.



## సిరిపురంలో ఘనంగా సెమీ క్రిస్మస్ వేడుకలు

**నేటి ఫోకస్ న్యూస్, డిసెంబర్ 19,మధిర**

**మాగి ముఖేష్,ప్రతినిధి:**

మధిర మండలం సిరిపురం గ్రామంలో తెలుగు బాప్టిస్ట్ చర్చి నందు సంఘ కాపరి పాస్టర్ మేరుగు బెంజిమెన్ ఆధ్వర్యంలో సెమీ క్రిస్టమస్ వేడుకలు ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ప్రముఖ దైవ ప్రసంగీకులు పల్నాడు జిల్లా మాచర్ల నుండి బ్రదర్ కిరణ్ కుమార్ విచ్చేసి సంఘస్తులకు గ్రామ ప్రజలకు దేవుని గూర్చిన వాక్యోపదేశం చేశారు.కార్యక్రమంలో సంఘ పెద్దలు యువకులు తెలుగు బాప్టిస్ట్ చర్చ్ సంఘస్తులు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే, ఎమ్మెల్సీలకు సన్మానం చేసిన సిపిఐ నాయకులు

**ఉమ్మడి మహబూబ్నగర్ జిల్లా ప్రతినిధి నేటి ఫోకస్ న్యూస్ చారగొండ వెంకటేష్ డిసెంబర్ 19:**

నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్సీ, ఎమ్మెల్యే ల నివాసంలో మంగళవారం రోజు సిపిఐ పట్టణ కార్యదర్శి కపిలవాయి గోపి చారి, మండల కార్యదర్శి మర్యాద వెంకటయ్యల ఆధ్వర్యంలో పూల బొకే, శాలువాలతో వారిని సత్కరించి సన్మానించడం జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే, ఎమ్మెల్సీలు మాట్లాడుతూ.. సిపిఐ పార్టీ ఎన్నికల్లో మద్దతు ప్రకటించి మాకు అన్ని విధాలుగా సహకరించినందుకు సిపిఐ నేతలకు మా వంతు మీకు ప్రభుత్వ పరంగా ఎలాంటి పనులు ఉన్న వాటిని వెంటనే పరిష్కారం కోసం కృషి చేస్తామని తెలిపారు. ఈ సమావేశంలో నాయకులు సిపిఐ పట్టణ సహాయ కార్యదర్శి కొత్త రామస్వామి, నాయకులు కొ్ట్ర శేఖర్, సుధాకర్, ఆంజనేయులు, పరుషరాములు, విజయ్ పాల్గొన్నారు.





## పశుమిత్రలకు వేతనాలు నిర్ణయించాలి

**తొర్రూర్, (నేటి ఫోకస్ న్యూస్)-డిసెంబర్ 19:**

పశుమిత్రలకు కనీస వేతనాలు అందించాలని పశుమిత్ర వర్కర్స్ యూనియన్ జనగామ జిల్లా అధ్యక్షులు నజియా బేగం, జిల్లా ప్రధాన కార్యదర్శి కొంగరి మంగలు అన్నారు. పశు మిత్రల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ సిఐటియు అనుబంధ పశుమిత్ర వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో మంగళవారం డివిజన్ కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో పాలకుర్తి ఎమ్మెల్యే మామిడాల యశస్వినిరెడ్డికి వినతిపత్రం సమర్పించారు. పశు మిత్రల సమస్యలను ఎమ్మెల్యే దృష్టికి తీసుకువచ్చారు.ఈ సందర్భంగా నజియా బేగం, మంగ లు మాట్లాడుతూ.. గత ప్రభుత్వం మహిళా, పొదుపు సంఘాల్లో చురుకైన మహిళలను గుర్తించి శిక్షణ అందించి పశుమిత్రలుగా నియమించారని తెలిపారు. గ్రామీణ ప్రాంతాల్లో పశువులు, గొర్రెలు, గేదెలు, మూగ జీవాలకు అనేక రకాల వైద్య సేవలు అందించేందుకు పశు మిత్రలను వినియోగించుకుందని తెలిపారు.8 ఏళ్లుగా వేతనం లేక ఇబ్బందులు పడుతున్నామని తెలిపారు. గ్రామీణ ప్రాంతాల్లో పశువులు గేదెలు, గొర్రెలు, మేకలు, కోళ్లకు, కుక్కలకు కృత్రిమ గర్భధారణ, వ్యాక్సిన్, టీకాలు వేయడం, శస్త్ర చికిత్సలు, గాలి కుంటు వ్యాధి, నీలి నాలిక వ్యాధి, పోచమ్మ వ్యాధి, దొబ్బి వ్యాధి తదితర జబ్బులకు మందులు వేస్తూ రైతులకు ప్రభుత్వానికి వారధిగా ఉన్నామని గుర్తు చేశారు.కాంగ్రెస్ ప్రభుత్వం మా కష్టాన్ని గుర్తించి కనీస వేతనం నిర్ణయించాలని, అప్పటివరకు ఆశా వర్కర్స్ మాదిరిగా పారితోషకాలు ఇవ్వాలన్నారు. గుర్తింపు కార్డులు, యూనిఫాం, ప్రమాద బీమా,పీఎఫ్ ఈఎస్ఐ,టీఏ,డిఏ లు ఇవ్వాలని, ఉద్యోగ భద్రత కల్పించాలన్నారు.ఈ కార్యక్రమంలో యూనియన్ రాష్ట్ర ఆఫీసు బేరర్ కొత్త రజిని, ప్రతినిధులు శ్రావణి, సరళ, మంజుల, స్వప్న, అనిత , స్వప్న, రాజేశ్వరి , సంధ్య, అనిత, సంధ్యారాణి, రజితలు తదితరులు పాల్గొన్నారు.

## వార్డు సభ్యులకు గౌరవవేతనం ఇవ్వాలి

**తొర్రూర్ (నేటి ఫోకస్ న్యూస్)డిసెంబర్ 19:**

నిత్యం ప్రజలతో మమేకమై అందుబాటులో ఉంటూ గ్రామ సమస్యలన్నింటినీ గ్రామపంచాయతీలో తీర్మానించి, ప్రభుత్వ దృష్టికి తీసుకువెళ్తూ, గ్రామ అభివృద్ధికి పాటుపడు తున్న వార్డు సభ్యులకు గౌరవ వేతనం ఇవ్వాలని మాటేడు గ్రామానికి చెందిన మూడో వార్డు సభ్యులు మహంకాళి అశోక్ ప్రభుత్వాన్ని కోరారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వంలో సర్పంచు లు ఎంపీటీసీ, జెడ్పీటీసీ, ఎమ్మెల్యేలకు గౌరవ వేతనం చెల్లించి వార్డు సభ్యులను గుర్తించకపోవడం లేదని, ప్రభుత్వానికి ప్రజలకు మధ్య వారధిలా పనిచేస్తూ,ఊరిలోని సమస్యలన్నింటి నీ ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లడానికి మాత్రమే వార్డు సభ్యులను వాడుకుంటున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. సర్పంచులు,ఎంపీటీసీ, జెడ్పిటిసి ఎమ్మెల్యేలు ఏ విధంగా అయితే ప్రజలచే ఎన్నుకోబడ్డారో.. అదేవిధంగా వార్డు సభ్యులు కూడా ప్రజలచే ఎన్నుకోబడిన వారేనని గుర్తు చేశారు.వారికి కూడా గౌరవ వేతనం ఇచ్చి వారి కుటుంబాలను ఆదుకోవాలన్నారు.



## ఊర్కొండపేట శ్రీ పబ్బతి ఆంజన్న స్వామికి

# ఎమ్మెల్యే ప్రత్యేక పూజలు





- దేవాదాయ భూములపై తక్షణమే సర్వే చేపట్టాలి
- ఆలయానికి సంబంధించిన సెంటుగుంట పక్కదారి పట్టనీయ..
- ఆలయ భూములు కబ్జాకు గురైతే కఠిన చర్యలు తప్పవు
- జడ్చర్ల ఎమ్మెల్యే జానంపల్లి అనురుద్ రెడ్డి

**ఉమ్మడి మహబూబ్నగర్ జిల్లా ప్రతినిధి (నేటి ఫోకస్ న్యూస్) చారగొండ వెంకటేష్ డిసెంబర్ 19:**

జడ్చర్ల నియోజకవర్గం లోని ఊర్కొండపేట గ్రామంలో శ్రీ శ్రీ పబ్బతి అంజనేయ స్వామి ఆలయంలో మంగళవారం ఎమ్మెల్యే జానంపల్లి అనిరుద్ రెడ్డి స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించడం జరిగింది. గ్రామంలోకి ఎమ్మెల్యే వచ్చిన సందర్భంగా గ్రామస్తులు పెద్ద ఎత్తున ఘన స్వాగతం పలుకుతూ స్వాగతించారు. ఆలయ ప్రాంగణంలో ఈవో ఎమ్మెల్యేకు శాలువాలతో ఘనంగా సత్కరించారు. వేద పండితుల మధ్య స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించడం జరిగింది. తధానంతరం ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.... దేవాదా యానికి సంబంధించిన ప్రతి గుంట సెంటు భూమిని పకడ్బందీ ప్రణాళికలతో రెవిన్యూ శాఖ వారు సర్వే చేసి అన్యక్రాంతానికి గురైన భూము లను దేవాదాయ శాఖలోకి తీసుకురావాలని ఎమ్మెల్యే సంబంధిత అధికారులకు ఆదేశించడం జరిగింది. ఆలయ భూములను అక్రమంగా ఎవరైనా కబ్జాలకు పాల్పడితే ఎంతటి వారినైనా ఉపేక్షించేది లేదని ఘాటుగా హెచ్చరించారు. దేవాలయానికి సంబంధించిన భూములను వెంటనే సర్వే చేసి బోర్డులను తక్షణమే బిగించా లని తాసిల్దార్ కు ఆదేశించడం జరిగింది. జడ్చర్ల ఎమ్మెల్యే గా గెలుపొందిన ఎమ్మెల్యే జాన%శీ%పల్లి అనురుత్ రెడ్డి అడుగడుగునా ప్రజలు బ్రహ్మరథం పలికారు. గజమాలతో పలువురు అభిమానులు పార్టీ నేతలు సన్మానం చేసి సత్కరించారు. గ్రామంలో ఉన్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి నివాళులు అర్పించాడు. క్షణంగా ఆలయ అధికారులతో మాట్లాడడం జరిగింది.



వారం రోజుల్లో దేవాదాయ భూములపై దృష్టి పెట్టి ఆలయానికి సంబంధించిన భూములను స్వామివారికి చిందే విధంగా చూడాలన్నారు. దేవాదాయ శాఖ కు వచ్చిన ఆదాయం వృధా చేయకుండా ఆలయ అభివృద్ధి కోసం కేటాయించాలని ఈఓ కు ఆదేశించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు, ఆలయ కమిటీ అర్చకులు, మహిళలు, గ్రామస్తులు, యువకులు తండోపతండాలుగా పాల్గొన్నారు.

## క్రీడలపై ఆసక్తి పెంపొందించుకోవాలి

- ఎస్జీఎఫ్ఐ జిల్లా కార్యదర్శి జ్యోతి

**తొర్రూర్ (నేటి ఫోకస్ న్యూస్)-డిసెంబర్ 19:**

క్రీడలపై ఆసక్తి పెంపొందించుకోవాలని పాఠశాల క్రీడా సమాఖ్య జిల్లా కార్యదర్శి ఓ. జ్యోతి తెలిపారు. పట్టణంలోని వెంకటేశ్వర ఫంక్షన్ హాల్ లో అండర్-14, 17,19 విభాగాల రాష్ట్రస్థాయి బాక్సింగ్ పోటీలు ప్రారంభమయ్యాయి. ఉమ్మడి పది జిల్లాల నుంచి 600 క్రీడాకారులు పోటీల్లో పాల్గొన్నారు.ఎస్జీఎఫ్ఐ జిల్లా కార్యదర్శి జ్యోతి,రాష్ట్ర పరిశీలకులు అంతటి శంకరయ్య, జిల్లా క్రీడా కన్వీనర్ చెడుపల్లి ఐలయ్యలు తొలి రోజు బాక్సింగ్ పోటీలను ప్రారంభించారు.రాష్ట్రస్థాయి పోటీల్లో రింగ్ లోకి దిగిన క్రీడాకారులు ఉత్సాహంగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా పాఠశాల క్రీడా సమాఖ్య జిల్లా కార్యదర్శి జ్యోతి మాట్లాడుతూ.. ధైర్యం ఉన్నవారే బాక్సింగ్ లో రాణిస్తారని ఈ ఆటకు నిరంతర సాధన అవసరమని తెలిపారు. విద్యతోపాటు క్రీడలపై మక్కువ పెంచుకోవాలని, ఆరోగ్యంగా ఉండేందుకు క్రీడలు దోహదపడతాయని తెలిపారు. పాఠశాల స్థాయిలోనే విద్యార్థులు క్రీడల్లో పాల్గొనాలని కోరారు. రాష్ట్రస్థాయి,జిల్లా స్థాయి పోటీల్లో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు క్రీడా ధ్రువీకరణ పత్రాలు అందిస్తామన్నారు. క్రీడా ధ్రువపత్రాలు ఎంతో విలువైనవని, ఉన్నత విద్య నభ్యసించేందుకు ఉద్యోగ, ఉపాధి అవకాశాల నిమిత్తం ప్రభుత్వం 2 శాతం క్రీడా కోటా వర్తింప చేస్తుందని తెలిపారు. క్రీడాకారులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.ఈ కార్య క్రమంలో సాంకేతిక పరిశీలకులు పార్థసారథి, వ్యాయామ ఉపాధ్యా యులు సునీల్ , విజయ్ చందర్, సత్యనారాయణ,ఎస్జీఎఫ్ ఐ ప్రతి నిధులు, ఆయా జిల్లాల క్రీడాకా రులు, కోచ్ లు పాల్గొన్నారు.



## ప్రయాణికులకు ఇబ్బంది దృష్టిలో ఉంచుకొని ఇరువైపులా ఉన్న ముళ్ల కంచెను తొలగింపు

**నేటి ఫోకస్ న్యూస్,డిసెంబర్ 19,చింతకాని,మాగి ముఖేష్,ప్రతినిధి:**

ప్రయాణికుల ఇబ్బంది దృష్టిలో ఉంచుకొని ప్రమాదాలు సంబ వించకుండా ముందు జాగర్త చర్యగా సీతంపేట - నాగులవంచ, సీతంపేట-చినమండవ గ్రామాల ప్రధాన రహదారికి ఇరువైపులా ఉన్న ముళ్ల కంచెను తొలగించే పనులు చేపిస్తున్న సర్పంచ్ నారపోగు కొండలరావు మరియు పంచాయతీ సిబ్బంది.ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు నర్సింగుల చినభిక్షం లు పాల్గొన్నారు.

